మది నిండా మువ్వన్నెల పతాకం

• వేడుకగా గణతంత్ర దినోత్సవాలు


బహుమతులతో ముగ్గుల పోటీల విజేతలు


జాతీయ పతాకం ఎగుర వేసి గౌరవ వందనం స్వీకరిస్తున్న కేజీహెచ్ సూపరింటెండెంట్ అశోక్


జాతీయ పతాకాన్ని ఎగురవేసిన నమ్మి శ్రీనివాసరావు తదితరులు


జాతీయ జెండా ప్రదర్శిస్తున్న సంఘ సేవకుడు డాక్టర్ జహీర్ అహ్మద్ తదితరులు

దాబాగార్డెన్స్: గణతంత్ర దినోత్సవాన్ని గురువారం దక్షిణ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పలు కార్యాలయాలు, పాఠశాలలు, విద్యా సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎలయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ కమిటీ ఆధ్వర్యంలో అచ్చియ్యమ్మపేట జీవీఎంసీ పాఠశాలలో వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు బి.సురేష్‌కుమార్, క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గాంధీ, జె.లక్ష్మణరావు, ఎంపీ రాజశేఖర్, సీహెచ్ కృష్ణమూర్తి, అనురాధ, విశ్వనాథ్ పాల్గొన్నారు.


ఏపీ బీసీ కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో...

- కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో గొంప గోవిందరాజు అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పాల్గొని మువ్వెన్నల జెండా ఎగురవేశారు. గుత్తుల శ్రీనివాస్, బమ్మిడి గంగాధర్, గూడెల కోటేశ్వరరావు, సునందదేవి, పరదేశినాయుడు, తమ్మినాయుడు, సోడదాసి సుధాకర్ పాల్గొన్నారు.
- ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీగాయత్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ వద్ద ఆ సంఘ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ పాల్గొని జెండా ఎగురవేశారు.
- వివేకానంద ఆశ్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సత్తిబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
- విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. కళాశాల ఎన్‌సీసీ కేడెట్స్ పరేడ్ నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి, అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ కె.సుధ, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డి.అరుణపద్మ, ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ గీతాంజలి పాల్గొన్నారు.
- సూర్యాబాగ్‌లోని పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ ప్రాంగణంలో పోలీస్ శాఖ కమాండెంట్ (హోంగార్డ్స్) రామ్మోహన్ జెండా ఆవిష్కరించారు. సంస్థ అధ్యక్షుడు డీఎస్ ప్రకాశరావు, కార్యదర్శి హేమచంద్, కోశాధికారి ఆర్పీ జైన్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ బీకే స్వామి, కృష్ణారావు ఆచారి, పీకే లింగేశ్వరరావు, కైలాష్ పటానాయక్ తదితరులు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 29వ వార్డు పరిధి కలెక్టర్ కార్యాలయ సమీపాన రావిదుర్గా గణపతి ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు జెండా ఆవిష్కరించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ సహాయ సహకారంతో పిల్లలకు పుస్తకాలు అందజేశారు. నిరుపేదలకు చీరలు, బియ్యం బస్తాలు పంపిణీ చేశారు.
- పాతనగరంలోని వివేకానంద విద్యానికేతన్‌లో ఆ స్కూల్ ప్రిన్సిపాల్ కేఎస్ఎన్ మూర్తి, గాయత్రి స్కూల్ అధినేత కొణతాల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ పాల్గొని జెండా ఆవిష్కరించారు.
- ఏవీఎన్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో కళాశాల కరస్పాండెంట్ ఆదిప్ భానోజీరావుకు ఎన్‌సీసీ కేడెట్లు గౌరవ వందనం చేశారు. ప్రిన్సిపాల్ మొజ్జాడ సింహాద్రినాయుడు, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ప్రసన్నకుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు సునీల్, రామారావు, రాజేష్, పైడి రజని పాల్గొన్నారు.



ఈద్గా ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాల్లో యువకులు, బాలబాలికలు

- జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకల్లో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కొండా రమాదేవి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, గ్రంథాలయ అధికారి పీవీ సూకరాజు పాల్గొన్నారు.
- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు గురువారం బహుమతులు ప్రధానం చేశారు. దక్షిణ నియోజకవర్గ పరిధిలో గల సంఘ కార్యాలయంలో ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మహారాణిపేట : జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

- ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. వైస్ ప్రిన్సిపాల్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.
- మహారాణిపేట ప్రకృతి చికిత్సాలయంలో శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చర్ అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మీ నారాయణ జాతీయ పతకాన్ని ఎగురవేశారు. జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవి కుమార్, గేదెల శ్రీహరి, రమేష్, బంగారమ్మ, రాము, మంగ పాల్గొన్నారు.
- వన్‌టౌన్ ఏరియాలోని ఈద్గా ప్రాంగణంలో గురువారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దారుల్ హిక్మ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో హాజీ అంబుసరంగ్ మసీదు ఇమామ్ ఎండీ ఇక్బాల్, సికందర్ భాష, స్పోర్ట్స్ మాస్టర్ మైలపల్లి చిన్న పాల్గొన్నారు.
- కేజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి గౌరవ వందనం స్వీకరించారు. ఏడీ శ్రీనివాస్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకృష్ణ, ఆర్ఎంవో డాక్టర్ వాణి, వాసుదేవ, వైద్యులు అరుణాదేవి, డాక్టర్ జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 70 మంది ఉద్యోగులు, ఇతర వైద్య సిబ్బందికి ప్రతిభా పురస్కారాలు అందజేశారు.
- కలెక్టరేట్ ఆవరణలో ఉన్న జిల్లా ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు నమ్మి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈగల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు నాగయ్య, కోశాధికారి ఉప్పలి చిన్నారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐమంది వరప్రసాద్, ఉపాధ్యక్షుడు పల్లా అప్పారావు, మాజీ జిల్లా అధ్యక్షుడు నమ్మి సూర్యారావు, హౌస్ బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్ కిలాని అప్పారావు పాల్గొన్నారు.

జగదాంబ: జీవీఎంసీ జోన్ - 4 కార్యాలయంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్ జెండా ఎగురవేశారు. జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లిపురం: జీవీఎంసీ 33వ వార్డులో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు రంధి గోపీకృష్ణ ఆధ్వర్యంలో అల్లిపురం మెయిన్‌రోడ్డులో గల గాంధీబొమ్మకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదారి వెంకట మహేష్, వై.చిన్నమ్మలు, కణితి బ్రహ్మం, శ్రీను, భీశెట్టి రాజు, నీలాపు అయ్యప్పరెడ్డి పాల్గొన్నారు.

- 34వ వార్డులో కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో అచ్చియ్యమ్మపేట సచివాలయం వద్ద పతాకావిష్కరణ చేపట్టారు. లండా రమణ, లింగం శ్రీనివాసరావు, దూడ అప్పారావు పాల్గొన్నారు.
- వెంకటేశ్వరమెట్ట శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయం అధ్యక్షుడు భీశెట్టి శ్రీను, యల్లపు గోపాలరావు, కోరిబిల్లి త్రినాథ్, శరగడం భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రంథాలయం ఆవరణలో విజేతలకు బహుమతులు అందజేశారు.
- బంగారుమెట్ట సీబీఎం యూపీ స్కూల్‌లో వాసవి క్లబ్ అల్లిపురం క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. క్లబ్ సెక్రటరీ బీవీఎల్ కుమార్, పీపీఎస్ఆర్ గుప్తా, సభ్యులు డీవీఆర్ గుప్తా, డీవీ సత్యానంద గుప్తా, డీవీఆర్ గుప్తా, దాసు తాతాజీ, దాసు అనీల్, స్కూల్ ప్రిన్సిపాల్ జాస్మిన్ పాల్గొన్నారు.


జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు మణిరామ్


జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు


కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న జెడ్సీ శివప్రసాద్ తదితరులు


వెంకటేశ్వరమెట్ట గ్రంథాలయం వద్ద జాతీయ పతాకం ఆవిష్కరించిన భీశెట్టి శ్రీను తదితరులు


అచ్చియ్యమ్మపేట సచివాలయం వద్ద జాతీయ పతాకం ఆవిష్కరించిన తోట పద్మావతి తదితరులు


నిరుపేదలకు బియ్యం బస్తాలు, పిల్లలకు పుస్తకాలు అందజేసిన కార్పొరేటర్ నారాయణరావు


పోలీస్ హోమ్‌లో వేడుకల్లో రామ్మోహన్ తదితరులు


వివేకానంద విద్యానికేతన్‌లో గణతంత్ర వేడుకల్లో...


యూపీ స్కూల్‌లో పుస్తకాలు అందజేసిన వాసవి క్లబ్ ప్రతినిధులు


అల్లిపురం మెయిన్‌రోడ్డులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రంధి గోపి తదితరులు

క్లుప్తంగా

రానున్నది మళ్లీ జగన్ ప్రభుత్వమే..


మహ్మద్ సాధిక్

దాబాగార్డెన్స్ : కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ జగనన్నతోనే తన ప్రమాణమని, 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సక్రమంగా నిర్వహిస్తానని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు, 39వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ సాధిక్ తెలిపారు. తాను పార్టీ మారుతున్నట్లు వచ్చిన వార్తను పూర్తిగా ఖండిస్తున్నానని చెప్పారు. రానున్నది మళ్లీ జగనన్న ప్రభుత్వమేనని సాధిక్ అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడా..ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న నేతృత్వంలో అమలవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజల్లో జగనన్న సంక్షేమ ఫలాలు నాటుకుపోయాయన్నారు. రాజు బలవంతుడైతే ద్రోహులంతా ఒకటవుతారనే సామెత ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్ర రాజకీయ పరిస్థితిని చూస్తే తెలుస్తుందన్నారు.

సిరులతల్లికి ఘనంగా సహస్ర తులసిపూజ


తులసి పూజలందుకున్న కనకమహాలక్ష్మి

దాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి గురువారం సహస్ర తులసిపూజ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. అలాగే త్రికాల పంచామృతాభిషేక సేవలో 28 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. పై ప్రత్యేక పూజలో పరోక్ష పద్ధతిలో పాల్గొనేందుకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నంబరు 080810011008691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్806081లో చెల్లించవచ్చు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు సత్యరూపవాణి, ఎస్. సతీష్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్. సురేష్, ఆలయ ఏఈవో వెంపలి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీఆర్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

జగదాంబ: పాతనగరంలో రహదారి విస్తరణలో దుకాణాలు కోల్పోతున్న యజమానులు జీవీఎంసీ ఇస్తున్న టీడీఆర్‌లకు దరఖాస్తు చేసుకోవాలని జోన్-4 ఇన్‌చార్జ్ ఏసీపీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ టౌన్‌ప్లానింగ్ అధికారి వినయ్‌ప్రసాద్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ పాతనగరంలో జగదాంబ నుంచి వన్‌టౌన్ పోలీసు స్టేషన్ దరి వరకు ప్రధాన రహదారి విస్తరణ జరుగుతున్న విషయం తెలిసిందే.. అయితే ముందుగా జీవీఎంసీ 100 అడుగుల విస్తరణ కోసం ప్రయత్నాలు చేసినా చివరకు 80 అడుగుల వరకు విస్తరించాలని నిర్ణయించారు. అయితే ఇంకా తగ్గించాలని వ్యాపారులు కోరడంతో 60 అగుగుల విస్తరణకు భవన యాజమానులు అంగీకరించడంతో సమస్య కొలిక్కి వచ్చింది. దీంతో జీవీఎంసీ రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్ కూడా పూర్తి చేసి రహదారి విస్తరణకు కొలతలు కూడా వేశారు. దీంతో సుమారు 207 మందికి పైగా దుకాణాలు స్వల్పంగా విస్తరణలో కోల్పోవడంతో జీవీఎంసీ నష్టపరిహారం కింద భవన యాజమానులకు టీడీఆర్‌లు అందజేస్తోంది. అయితే ఇప్పటికే ఇందులో 20 మందికి పైగా టీడీఆర్‌లు తీసుకున్నారు. మిగిలిన వారందరూ కూడా జీవీఎంసీకి దరఖాస్తు చేసుకుంటే వెంటనే టీడీఆర్‌లు ఇస్తామని ఏసీపీ వినయ్‌ప్రసాద్ తెలిపారు.

జీఓ 145 రద్దుపై హర్షం

అల్లిపురం : అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ ద్వారా నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ద్వారా లేఅవుట్లు అభివృద్ధి చేసిన డెవలపర్స్ విధిగా అదనంగా 5శాతం భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన జీవో 145ని, ప్రభుత్వం కొత్త జీవో.నం.13 ద్వారా రద్దు చేయడాన్ని నరెడ్కో ఏపీ చైర్మన్ జి.హరిబాబు, అధ్యక్షుడు ఎన్.శ్రీనగేష్‌లు హర్షం వ్యక్తం చేశారు. వారు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం


పిల్లలతో అక్షరాభ్యాసం చేయిస్తున్న శ్రీనివాస్


పిల్లలతో అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

దాబాగార్డెన్స్: విజ్ఞాన భారతి స్కూల్ ప్రాంగణంలో గురువారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మన్యాల శ్రీనివాస్ ఎగురవేశారు. అనంతరం చదువుల తల్లి సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు జరిపారు. వసంత పంచమి సందర్భంగా సుమారు 100 మంది పిల్లలకు అక్షర స్వీకార మహోత్సవం నిర్వహించారు. స్కూల్ అసిస్టెంట్స్‌కు యూనిఫారాలు మన్యాల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాశ్యప్ విద్యానికేతన్‌లో..

శ్రీకాశ్యప్ విద్యానికేతన్ విద్యాలయంలో అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా విద్యానికేతన్ అధినేత కె.శ్రీనువాసుచే అక్షర స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వంద మంది పిల్లలకు అక్షరభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తుంది. అక్షరం జీవితాన్నిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, విద్యానికేతన్ సిబ్బంది పాల్గొన్నారు.

28న వన్ ఉమెన్స్ ఆర్ట్ ఎగ్జిబిషన్

మహారాణిపేట: నగరంలో పౌర గ్రంథాలయం వేదికగా ఈనెల 28న వన్ ఉమెన్స్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. రిటైర్డు ఇంగ్లిషు అసిస్టెంటు ప్రొఫెసర్ కె.గీతా బాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు కానుంది. ఏయూ రిటైర్డు సీనియర్ లైబ్రరీ అసిస్టెంటు ఎం.నిర్మల దేవి ఈ వన్ ఉమెన్స్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగే ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో గీతా బాల వేసిన చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. ఇతర వివరాల కోసం 9550521746, 9652556118కు సంప్రదించాలని గీతా బాల కోరారు.

కళ్లద్దాల పంపిణీ

అల్లిపురం: వెంకట గౌరీ శంకర గ్రంథాలయం, గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆ సమయంలో గుర్తించిన వారికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం గౌరీ పరమేశ్వరుల సమక్షంలో సంఘ సేవకులు పీలా అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో కళ్లద్దాలు అందజేశారు. గ్రంథ్రాలయం అధ్యక్షుడు భీశెట్టి శ్రీను, నరగడం మోహన్‌రావు, కోరిబిల్లి త్రినాథ్ పాల్గొన్నారు.

వైభవంగా వసంత పంచమి పూజలు


పూజా కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు భక్తులు


విశేష అలంకరణలో సరస్వతీ అమ్మవారు

అల్లిపురం: మాఘ శుద్ధ పంచమిని పురస్కరించుకుని అల్లిపురం కుమ్మరవీధిలో గురువారం వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. బొట్టా భవాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండపం ఏర్పాటు చేసి సరస్వతి ప్రతిమను ప్రతిష్ఠించారు. అర్చకులు ప్రాణప్రతిష్ఠ, విఘ్నేశ్వరపూజ అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో చిన్నారులు, మహిళలు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు అమ్మవారి ఆశీస్సులతో పాటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా భవానీ మాట్లాడుతూ ప్రతి ఏడాది సరస్వతీ పూజ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

వేడుకగా రాచపోలమాంబ పరస

అల్లిపురం: జీవీఎంసీ 32వ వార్డులో శ్రీ రాచపోలమాంబ అమ్మవారి పరస గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలలు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు నేరెళ్లకోనేరు, ఏడుగుళ్ల స్లమ్, మార్కెట్‌రోడ్డు, బంగారమ్మ మెట్ట, కర్ణాలవీధి, పీలావారివీధి, చలువతోట, అల్లిపురం మెయిన్ రోడ్డు, కుమ్మరవీధి, దేవాంగుల వీధి తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవారిని వైఎస్సార్‌సీపీ 32వ వార్డు అధ్యక్షుడు మొలే రామిరెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు భీశెట్టి హనుమంతరావు, తిలక్ స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.


రాచపోలమాంబను దర్శించుకుంటున్న మూలే రామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు

టీచర్ మందలించారనే బలవన్మరణం

కొమ్మాది : జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడ చైతన్య కళాశాలలో బుధవారం సాయంత్రం విద్యార్థిని అనూష ఆత్మహత్యకు టీచర్ మందలించడమే కారణమని భీమిలి సీఐ లక్ష్మణమూర్తి తెలిపారు. చైతన్య కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న అనకాపల్లి జిల్లా మునగపాకకు చెందిన విద్యార్థిని అనూష యాదవ్(17) బుధవారం కాలేజీ హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు ఓ సూసైడ్ నోట్ లభించింది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... నిట్ ప్రిపరేషన్ కోసం కళాశాలలో ప్రతీ వారం పరీక్ష పెడుతుంటారు. ఈ క్రమంలో ఈ నెల 23న కెమిస్ట్రీ పరీక్ష నిర్వహించారు. అయితే అనూష పరీక్ష ఆలస్యంగా రాయడంతో కెమిస్ట్రీ టీచర్ తోటి విద్యార్థుల ముందు ఆమెను మందలించడంతో మనస్తాపానికి గురై సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుంది. గురువారం రిపబ్లిక్ డే సెలవు కావడంతో శుక్రవారం కళాశాలలో పూర్తి వివరాలు సేకరిస్తామని, ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సీఐ తెలిపారు.